
బన్సీలాల్‌పేటలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్


ముషీరాబాద్ : పార్టీ కార్యకర్తలతో కలిసి గులాబీ జెండా ఆవిష్కరించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

దారులన్నీ ఎల్కతుర్తికే.. జనమంతా సభకే!

- సభకు భారీగా తరలి వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు
- గులాబీ జెండాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్, తీగుళ్ల పద్మారావుగౌడ్

ముషీరాబాద్/ సికింద్రాబాద్/ కంటోన్మెంట్/ సనత్‌నగర్, ఏప్రిల్ 27: బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ముషీరాబాద్, సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవర్గాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఆదివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అంతకు ముందు నియోజకవర్గాల్లోని పలు కూడళ్లలో బీఆర్ఎస్ జండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, పలు డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు జెండా ఆవిష్కరించారు. బస్సులు, కార్ల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో బీఆర్ఎస్ జండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల చెందిన పార్టీగా బీఆర్ఎస్ 25 ఏండ్లుగా ప్రత్యేక పాత్ర పోషించిందని చెప్పారు. అధికారం ఉన్నా లేకపోయినా పేదల పక్షాన పోరాడేది గులాబీ జెండానని స్పష్టం చేశారు. వరంగల్ సభతో బీఆర్ఎస్ నూతన ఒరవడిని సృష్టించబోతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, జయసింహ పాల్గొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గ డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాకేశ్‌కుమార్, వై.శ్రీనివాస్, శంకర్, వల్లాల శ్యామ్ ఆధ్వర్యంలో వరంగల్ సభకు తరలి వెళ్లారు.

బొల్లారం : జై తెలంగాణ నినాదాలతో వరంగల్ సభకు బయల్దేరుతున్న నివేదిత సాయన్న, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ సభ్యుడు పాండుయాదవ్,


ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తోపాటు ముఠా జయసింహ తదితరులు

25 వసంతాల వేడుకలు

25 వసంతాల వేడుకలను జరుపుకుంటున్న ఏకైక ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ అని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. పద్మారావునగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, రాంగోపాల్‌పేట డివిజన్ జనరల్ బజార్, బన్సీలాల్‌పేట డివిజన్ జబ్బార్ కాంప్లెక్స్ వద్ద పార్టీ పతాకాలను ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. జెండా ఊపి వరంగల్ సభకు వెళ్లే బస్సులను ప్రారంభించారు. పద్మారావునగర్ పార్టీ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, కార్పొరేటర్ కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్లు అత్తిలి మల్లికార్జున్‌గౌడ్, అత్తిలి అరుణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిన అడ్డగుట్ట, మెట్టుగూడ నాయకులు

మెట్టుగూడ చౌరస్తాలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీతతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కార్పొరేటర్లు సునీత, కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో సభకు బయలుదేరి వెళ్లారు.

- రామ్‌గోపాల్‌పేట్ డివిజన్ అంజలి థియేటర్ ప్రాంగణంలో బీఆర్ఎస్ డివిజన్ నాయకుడు అత్తిలి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎమ్మెల్యే తలసాని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
- అమీర్‌పేట్ సత్యం థియేటర్ కూడలిలో మాజీ కార్పొరేటర్ ఎన్. శేషుకుమారి, బీఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు హనుమంతరావు ప్రధాన కార్యదర్శి సంతోష్ మణికుమార్‌సీనియర్ నాయకులు పాల్గొని వరంగల్‌కు తరలి వెళ్లారు.

అడ్డగుట్టలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, కార్పొరేటర్ సునీత

తిరుమలగిరిలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ తదితరులు

మడ్‌పోర్ట్ దోబీఘాట్ వద్ద జై తెలంగాణ నినాదాలతో సభకు బయల్దేరుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, నివేదితసాయన్న, టీఎన్ శ్రీనివాస్ తదితరులు



ఆర్టీసీ బస్సుల్లో సభకు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు, జెండా ఊపి ప్రారంభిస్తున్న నాయకులు

చిక్కడపల్లి : ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ

రాంనగర్‌లో జెండా ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి

రాంగోపాల్‌పేట్ డివిజన్ నుంచి తరలివెళ్తున్న మాజీ కార్పొరేటర్ అరుణ తదితరులు

అడ్డగుట్ట : రియో పాయింట్ హోటల్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాన్ని ప్రసన్నలక్ష్మి

బోయిన్‌పల్లిలో తెలంగాణ తల్లికి నివాళులర్పిస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

నినదిస్తున్న నివేదితసాయన్న


సభకు తరలుతున్న బీఆర్ఎస్ నాయకులు మోజెస్ తదితరులు

తార్నాకలో ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ సరస్వతి తదితరులు

మారేడ్‌పల్లి పికెట్ చౌరస్తా నుంచి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏఎల్ ఆనంద్ ఆధ్వర్యంలో సభకు తరలివెళ్లిన పార్టీ నాయకులు


సీతాఫల్‌మండిలో సభకు వెళ్తున్న కార్పొరేటర్ హేమ తదితరులు

అమీర్‌పేట్‌లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ కార్పొరేటర్ ఎన్. శేషుకుమారి

రెజిమెంటల్‌బజార్ నుంచి తరలివెళ్లిన జీహెచ్ఎంసీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సీఎన్ నర్సింహముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ ప్రజలతో మా పార్టీకి పేగు బంధం

- సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్


సీతాఫల్‌మండిలో ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు

సికింద్రాబాద్ : చిలకలగూడ, సీతాఫల్‌మండి ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఆదివారం సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలతో తమ పార్టీకి పేగు బంధం ఉందని అన్నారు. సికింద్రాబాద్ తెలంగాణ వాదానికి పట్టుగొమ్మగా నిలుస్తోందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమ, శైలజ, సునీత, పసన్నలక్ష్మి, బీఆర్ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం దాదాపు వంద బస్సులు, వాహనాల్లో అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సితాఫలమండీ, బౌద్ధ నగర్ డివిజన్ల నుంచి పార్టీ శ్రేణులు వరంగల్ సభకు తరలివెళ్లారు. కార్యకర్తల వాహనాలను జండా ఊపి ప్రారంభించిన పద్మారావు గౌడ్ వారితో పాటు బస్సులోనే వరంగల్ సభకు తరలివెళ్లారు.

కట్టమైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

లోయర్ ట్యాంక్‌బండ్‌లో కట్టమైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ : బీఆర్ఎస్ రజతోత్సవ సంబురాలను కవాడిగూడ, భోలక్‌పూర్ డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని శ్రీకనకాల కట్టమైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం కట్టమైసమ్మ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. వరంగల్ రజతోత్సవ సభకు కవాడిగూడ డివిజన్ నుంచి తరలివెళ్తున్న బస్సులకు ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు.

ఎమ్మెల్యే తలసాని మాస్కులతో సభకు వెళ్తున్న బోయిగూడలోని ఐడీహెచ్ డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు

బస్సులో సభకు వెళ్తున్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత సాయన్న, కమలారవికుమార్ తదితరులు

నల్లగొండ అంజి ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల నుంచి ర్యాలీగా బయల్దేరుతున్న విద్యార్థి నాయకులు

బీఆర్ఎస్ కార్యకర్తలతో సభకు వెళ్తున్న బన్సీలాల్ పేట్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు

కర్రెగుట్టలపై చేస్తున్న నరమేధాన్ని ఆపాలి

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్

ముషీరాబాద్, ఏప్రిల్ 27: కర్రెగుట్టల ప్రాంతంలో నరమేధాన్ని ఆపాలని, ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్ చేసింది. మావోయిస్టులతో కేంద్రం వెంటనే శాంతి చర్చలను ప్రారంభించాలని కోరుతూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో నిరసన చేపట్టింది. పార్టీ కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ కర్రెగుట్టలో ఆదివాసీలపై కొనసాగిస్తున్న నరమేధాన్ని వెంటనే ఆపాలన్నారు. చత్తీస్‌గడ్, తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీ, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారన్నారు. ప్రధాని మోదీ సర్కార్ మావోయిస్టులతో శాంతి చర్చలను ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ అధికార ప్రతినిధులు జేవీ చలపతిరావు, సాధినేని వెంకటేశ్వర్ రావు, నగర కార్యదర్శి ఝాన్సీ, కె.గోవర్ధన్, పీఓడబ్ల్యూ జాతీయ నాయకులు వి.సంధ్య. ఇప్టూ నాయకులు బి.ప్రదీప్, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అరుణ, అనూరాధ, శివబాబు, పీడీఎస్‌యూ నాయకులు మహేశ్, శ్రీకాంత్, నాగరాజు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

పలుచోట్ల అన్నదానం

బన్సీలాల్ పేట్, ఏప్రిల్ 27: స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయుల వద్దకు వెళ్లి అన్నదానం చేశారు. స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్.వై.సంజీవకుమార్, ఉపాధ్యక్షురాలు పావని, సభ్యులు శిరీష, అఖిల్ పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న స్కై ఫౌండేషన్ ప్రతినిధులు

పద్మారావునగర్‌లో అన్నదానం చేస్తున్న వాసవి సేవా సమితి సభ్యులు

వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో..

వాసవి సేవా సమితి, పద్మారావునగర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం చేశారు. ప్రతి నెల అమావాస్య రోజున వాసవి అమ్మవారికి పూజలు నిర్వహించి అనంతరం పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

'గాజులు కొనని రోజున' పుస్తకావిష్కరణ

చిక్కడపల్లి, ఏప్రిల్ 27: 'గాజులు కొనని రోజున' కథల సంపుటిని ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసీం ఆవిష్కరించారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేం ద్రం సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డా.పసునూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన ఆవిష్కరణ సభలో ప్రొఫెసర్ కాసీం మాట్లాడుతూ కేపీ లక్ష్మీనరసింహ కథలు జీవితాల నుంచి వచ్చినవని తెలిపారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యల్ని లక్ష్మీనరసింహ కథల ద్వారా తెలియజేశాడని అన్నారు. ప్రముఖ కవయిత్రి కొల్లాపురం విమల మాట్లాడుతూ సమాజంలో ఉన్న అనేక సమస్యలకు మంచి పరిష్కారాలు చూపారని తెలిపారు. ఈ కథా సంపుటిని పరిచయం చేశారు.

సమావేశంలో ప్రముఖ చరిత్ర పరిశోధకులు సంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ సిద్దెంకి యాదగిరి, ప్రముఖ కథకుడు, విమర్శకులు వెల్దండి శ్రీధర్, అనంతోజు మోహన్ కృష్ణ, గోపాల్, రమేశ్, కార్తిక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.